## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## కేటీఆర్ పై చర్యలు తీసుకోవద్దు: హైకోర్టు




హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 13, (మనవార్త) తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు ఊరట లభించింది. మేడిగడ్డలో డ్రోన్ ఎగురవేసిన కేసులో ప్రస్తుతం ఆయనను అరెస్టు చేయవద్దని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని సూచించింది.

## జలాంతర్గాములను పంపించాలని

## అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఆదేశాలు




హమాస్ అధినే ఇస్మాయిల్ హినియే హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై దాడి చేస్తామని ఇరాన్ ప్రకటించిన నాటి నుంచి తూర్పు ఆసియా దేశాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మధ్యప్రాచ్య ప్రాంతానికి క్షిపణి జలాంతర్గాములను పంపించాలని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఆదేశాలు జారీ చేశారు. చేరుకోవాల్సిన ప్రాంతానికి మరింత వేగంగా ప్రయాణించాలంటూ 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్'ని ఆస్టిన్ ఆదేశించారంటూ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. టెహ్రాన్‌లో హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియే, అంతకంటే ముందు బీరూట్‌లో హిజ్బుల్లా గ్రూపునకు చెందిన సీనియర్ కమాండర్ హత్య తర్వాత తూర్పు ఆసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారిపోయింది. ఈ రెండు హత్యలకు కారణమైన ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని, కేవలం సైనిక పోస్టులకే పరిమితం కాబోమని, జనావాస నగరాలపై కూడా దాడి చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఉద్రిక్తత అంతకంతకూ పెరిగిపోతోంది. యుద్ధం తలెత్తితే మిత్ర దేశమైన ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తామని చెబుతున్న అమెరికా.. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలను శాంతింపజేయడానికి తమవంతు ప్రయత్నం చేస్తామని చెబుతోంది. ఇజ్రాయెల్‌కు సాధ్యమైన ప్రతి సాయం చేస్తాం:అమెరికా ఇజ్రాయెల్‌పై దాడులకు సిద్ధమని ఇరాన్, హిజ్బుల్లా ప్రకటన చేసిన తర్వాత మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా అండగా నిలుస్తామని అమెరికా ప్రకటించింది. సాధ్యమైన ప్రతి సహకారం అందిస్తామని వెల్లడించింది. ఇందులో భాగంగానే మధ్యప్రాచ్యం ప్రాంతంలో అమెరికా క్రమంగా తన ప్రాభల్యాన్ని పెంచుకుంటోంది. ఈ విషయాన్ని అమెరికా రక్షణ శాఖ కార్యాలయం 'పెంటగాన్' ప్రెస్ సెక్రటరీ మేజర్ జనరల్ పాట్ రైడర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌తో అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ మాట్లాడారని, ఇజ్రాయెల్‌ను రక్షించడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందంటూ హామీ ఇచ్చారని పాట్ రైడర్ వెల్లడించారు. దీనిపై అమెరికా రక్షణశాఖ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. గాజాలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలు, పౌరుల పొంచివున్న హానిని తగ్గించడం అవసరం గురించి ఆస్టిన్, గాలంట్ చర్చించుకున్నారని వివరించారు.కాగా ఇజ్రాయెల్ రక్షణ కోసం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఉన్న 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్'ని వీలైనంత త్వరగా తూర్పు ఆసియా ప్రాంతానికి వెళ్లాలని అమెరికా రక్షణశాఖ ఆదేశించింది. ఇక అమెరికా నుంచి మరో జలాంతర్గామి 'యూఎస్ఎస్ థియోడర్ రూజ్‌వెల్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్' కూడా బయలుదేరింది. యుద్ధం తలెత్తవచ్చని భావిస్తున్న ప్రాంతానికి వీలైనంత చేరుకోవడమే లక్ష్యంగా అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా లింకన్ నౌక మధ్యప్రాచ్యానికి ఎప్పటిలోగా చేరుకుంటుందనేది తెలియాల్సి ఉంది. ఈ క్యారియర్‌లో ఎఫ్-35 ఫైటర్ జెట్‌లతో పాటు ఎఫ్/ఏ-18 ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు కూడా ఉన్నాయి.

## రైలు రూపంలో మృత్యువు ఆ ముగ్గురిని కబళించింది



పట్టాలపై దూరంగా రైలు వస్తోంది. విధి నిర్వహణలో ఉన్న ఓ ట్రాక్‌మెన్ పట్టాల సమీపంలో పెరిగిన గడ్డిని తొలగిస్తున్నాడు. ఆ ట్రాక్‌మెన్ చిన్న కూతురు.. నాన్నా అంటూ.. తండ్రి కోసం పరిగెడుతూ పట్టాలు దాటుతోంది. ఇది చూసిన ట్రాక్‌మెన్ పెద్ద కుమార్తె చెల్లెలను ఆపేందుకు పరుగెడుతూ కేకలు వేసింది. ఆ అరుపులు విన్న ఆ తండ్రి తన బిడ్డలను కాపాడుకునేందుకు యత్నిస్తుండగా రైలు రూపంలో దూసుకొచ్చిన మృత్యువు ఆ ముగ్గురిని కబళించింది.మేడ్చల్ జిల్లా కేంద్రంలోని గౌడవెల్లి రైల్వేస్టేషన్‌లో ఆదివారం జరిగిన ఈ దుర్ఘటనలో కృష్ణ(42) అనే ట్రాక్‌మెన్,, అతని కుమార్తెలు వర్షిత(12), వరిణి(7) ప్రాణాలు కోల్పోయారు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. గౌడవెల్లి రైల్వేస్టేషన్‌లో ట్రాక్ మెన్‌గా పని చేసే కృష్ణ ఆదివారం విధులు ముగిసిన తర్వాత కుటుంబంతో కలిసి బయటికి వెళ్లేందుకు భార్యాబిడ్డలను రైల్వే స్టేషన్‌కు తీసుకొచ్చాడు. భార్యాపిల్లలను ప్లాట్‌ఫామ్‌పై ఉంచిన కృష్ణ పట్టాల వద్ద పని చేసుకుంటున్నాడు.మరోపక్క ప్లాట్‌ఫామ్‌పై ఆడుకుంటున్న వరిణి తండ్రిని చూసి అతని వద్దకు వెళ్లేందుకు పరుగు తీసింది. ప్లాట్‌ఫామ్ చివరికి వెళ్లి పట్టాలు దాటే యత్నం చేసింది. గమనించిన కృష్ణ పెద్ద కుమార్తె వర్షిత చెల్లెలను ఆపేందుకు ఆమె వెంట పరుగెత్తింది. మరోపక్క పిల్లలున్న ట్రాక్‌పై రైలు వస్తుండడాన్ని గమనించిన కృష్ణ వారిని కాపాడేందుకు పరుగుతీశాడు. అయితే, ఆ ట్రాక్‌పై సికింద్రాబాద్ వెళుతున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వారిని ఢీకొట్టగా చెల్లాచెదురుగా ఎగిరిపడ్డ ఆ ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. కళ్ల ముందే తన ఇద్దరు పిల్లలు, భర్తను కోల్పోయిన కవిత ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భూముల విలువ కనీసం

## 30 నుంచి 50 శాతం పెంచే చాన్స్...!




రాష్ట్రంలో భూముల విలువ పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ఏయే భూముల విలువ ఎక్కడెక్కడ ఎంతమేర పెంచాలనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదనలపై ఈ నెలాఖరులో అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనుంది. ఆ తర్వాత మార్పుచేర్పులు చేసి భూముల విలువ పెంపుపై సర్కార్ ?తుది నిర్ణయం తీసుకోనుందని సెక్రటేరియెట్ లోని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పెంచిన భూముల విలువ ఎప్పటి నుంచి అమల్లోకి తీసుకురావాలనే దానిపై ఈ నెల17లోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని.. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో దసరా నుంచి కొత్త మార్కెట్ వ్యాల్యూ అమలు చేయనుందని తెలిసింది.ముందుగా అనుకున్న షెడ్యూల్? ప్రకారమైతే ఈ నెల ఒకటో తేదీ నుంచే కొత్త మార్కెట్ వ్యాల్యూ అమల్లోకి రావాలి. అయితే బహిరంగ మార్కెట్?లో ఉన్న భూముల ధరలపై మరింతగా అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాటు ఇటీవల జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్ల బదిలీలు జరగడంతో ఈ ప్రక్రియ కాస్త ఆలస్యమైంది. కాగా, భూముల విలువ పెంచనున్నట్టు ప్రభుత్వం ప్రకటించిన తర్వాత రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయి. వ్యవసాయ భూముల విలువ భారీగా పెంపు....!గ్రామాల్లో సాగునీటి వసతులు ఉన్న భూముల ధరలు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉన్నాయి. సాగునీటి వసతులు లేని రాళ్లు, రప్పలతో కూడిన భూముల ధరలు సైతం రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఉన్నాయి. కానీ వీటి మార్కెట్ విలువలు మాత్రం రూ.16 వేల నుంచి మొదలుకుని గరిష్టంగా రూ.2 లక్షల వరకు మాత్రమే ఉన్నాయి.అదే హైవేలు, రోడ్ల పక్కన ఉన్న వ్యవసాయ భూములకు కొన్నిచోట్ల ఎకరం రూ.కోటి దాకా పలుకుతున్నది. మరికొన్ని చోట్ల ఎకరం రూ.75 లక్షలకు తక్కువగా లేదు. ఇలాంటి ప్రాంతాల్లో భూముల విలువ భారీగానే పెంచనున్నారు. వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాల విలువను పెద్ద మొత్తంలో పెంచనున్నట్టు తెలుస్తున్నది. అదే సమయంలో ప్లాట్ల విలువను 15 శాతం వరకే పెంచనున్నట్టు సమాచారం.గత ప్రభుత్వం 2021, 2022లో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల మార్కెట్ విలువను పెంచింది. ఆ టైమ్ లో తక్కువ ధరలు ఉన్న చోట 50 శాతం, మధ్యస్థంగా ఉంటే 40 శాతం, ఎక్కువగా ఉంటే 30 శాతం వరకు ఒకే విధంగా పెంచారు. ఈసారి అలా కాకుండా భూముల వాస్తవ, మార్కెట్ విలువల మధ్య భారీ తేడాలు లేకుండా చూడాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.క్షేత్రస్థాయిలో అధ్యయనం పూర్తి.. భూముల ప్రస్తుత మార్కెట్ వ్యాల్యూ, బహిరంగ మార్కెట్ వ్యాల్యూను కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలు అధ్యయనం చేసి.. ఏ మేరకు భూముల విలువ పెంచవచ్చో ప్రతిపాదనలు రూపొందించాయి. ఆ అంచనాలను స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్- ఇన్‌స్పెక్టర్ జనరల్ (సీఐజీ) ప్రధాన కార్యాలయానికి అందజేశాయి. మార్కెట్ విలువ పెంపుపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కూడా క్షేత్రస్థాయి అధ్యయనం చేసి రిపోర్ట్? ఇచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 143 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని గ్రామాలు, పట్టణాలు, సర్వే నంబర్ల వారీగా వ్యవసాయ భూములు, ఇతర స్థలాలు, వెంచర్లు, అపార్ట్ మెంట్లకు సంబంధించి అధ్యయనం చేసింది. యావరేజ్?గా చూస్తే భూముల విలువ కనీసం 30 నుంచి 50 శాతం మేర పెరగనున్నట్టు తెలిసింది. అయితే వ్యవసాయ భూముల విలువ మాత్రం 50 నుంచి 100 శాతం కూడా పెరిగే చాన్స్ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

## ఓయూలో ఉద్రిక్తత..

## ఏబీవీపీ నాయకుల అరెస్ట్



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 13, (మనవార్త)** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు పర్మినెంట్ వీసీలను నియమించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు నిరాహార దీక్షకు దిగారు. అయితే, దీక్షకు అనుమతి లేదంటూ ఓయూ పోలీసులు విద్యార్థులను అడ్డుకున్నారు. విద్యార్థి నేతలను అరెస్ట్ చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో

## కొరియా పెట్టుబడులు



హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 13, (మనవార్త) వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్ కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు.

## పాండురంగపురం లో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 (మన వార్తా ప్రతినిధి)** ఈరోజు గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించడం జరిగినది కావున గ్రామ పెద్దలు పెద్దకాపు అనుబ్రోలు వెంకట్రావు పెద్ద గొల్ల వేల్పుల దుర్గయ్య సారగొల్ల ముంతబుచ్చయ్య పెద్దమ్మ గుడి మాజీ ధర్మకర్త ఆడెపు చిన్న వెంకటరామయ్య ఆడెపు శ్రీనివాసరావు జక్కుల సురేష్ కోటి తిరుపతిరావు ను కారపు రవితేజ మరియు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం విజయవంతం జరిగినది

## రాజన్న ఆలయ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బ్రేక్ దర్శనము..



**-క్యూ లైన్ ను పర్యవేక్షించిన ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి...**

**వేములవాడ, ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను పరిశీలించారు, ఆలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన బ్రేక్ దర్శనం క్యూలైన్లను పరిశీలించారు ఈ నేపథ్యంలో ఆలయ రిషిప్షన్ ఏఈఓ రమేష్ బాబు మరియు ప్రోటోకాల్ పర్యవేక్షకులు రాజన్ బాబులకు క్యూ లైన్ లలో భక్తులకు ఎలాటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచనలు చేశారు,వీరి వెంట ఆలయ సిబ్బంది తో పాటుగా ఎస్పీఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు.

## ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన ఎం హెచ్ ఆర్ అధ్యక్షుడు..



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి అంతోని:** అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎం హెచ్ ఆర్ కాలనీ ప్రెసిడెంట్ జి.సంతోష్ రెడ్డి. వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి జిహెచ్ఎంసి డిసి .శ్రీనివాస్ రెడ్డికి. వినతి పత్రం అందజేశారు. జి.సంతోష్ రెడ్డి మాట్లాడుతూ. గత కొన్ని రోజులుగా వర్షాలు పడటంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని.ఎం హెచ్ ఆర్ కాలనీలో రోడ్లు వేయించాలని డిసి. శ్రీనివాస్ రెడ్డి కోరినట్లు తెలిపారు.

## గంజాయి తాగుతున్న అల్లరి మూకలను అరికట్టాలి...



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి అంతోని:** ఆల్వాల్ మున్సిపల్ ఆఫీస్ లో ప్రజావాణి సందర్భంగా దినకర్ నగర్ మరియు జోషి నగర్ కాలనీ వాసులు పి రాకేష్, దేవ్ కుమార్, లక్ష్మీనారాయణ, కటారె అశోక్, నాగ ప్రసాద్, విజయ్, జిత్తు. చిన్న రాయుని చెరువు సుందరీ కరణ మరియు అక్కడ చెత్త కూరుకుపోయిన సందర్భంలో వాటిని పరిశుభ్రం చేయాలని, అలాగే సీసీటీవీ కెమెరాలను అందుబాటులో తేవాలని, రాత్రులు గంజాయి తాగుతూ అల్లరి మూకలను అరికట్టాలని. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, శరన్ గిరి, సతీష్ కుమార్, లోకేష్, నందిని మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతూ్న చీల్లరి జుూకలాయి చీరికట్టాలి...



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 మన వార్త ప్రతినిధి అంతోని:** ఆల్వాల్ మున్సిపల్ ఆఫీస్ లో ప్రజావాణి సందర్భంగా దినకర్ నగర్ మరియు జోషి నగర్ కాలనీ వాసులు పి రాకేష్, దేవ్ కుమార్, లక్ష్మీనారాయణ, కటారె అశోక్, నాగ ప్రసాద్, విజయ్, జిత్తు. చిన్న రాయుని చెరువు సుందరీ కరణ మరియు అక్కడ చెత్త కూరుకుపోయిన సందర్భంలో వాటిని పరిశుభ్రం చేయాలని, అలాగే సీసీటీవీ కెమెరాలను అందుబాటులో తేవాలని, రాత్రులు గంజాయి తాగుతూ అల్లరి మూకలను అరికట్టాలని. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, శరన్ గిరి, సతీష్ కుమార్, లోకేష్, నందిని మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ అల్లర్లకు నిరసనగా భారీ ర్యాలీ



**జహీరాబాద్, ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జహీరాబాద్ పట్టణంలో హిందువులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శివాజీ విగ్రహం నుండి జాతీయ రహదారి పై నిర్వహించిన ర్యాలీ జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగింది. హిందువులపై దాడులను వెంటనే నిపివేయాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని నినదించారు. ఈ ర్యాలీ లో రాజకీయాలకు అతీతంగా హిందూ నాయకులు, కార్యకర్తలు, సామాన్య హిందూ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ శివలింగం, ఎస్ఐ, శ్రీకాంత్ లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రావణమాస శివపాద మంజీరనాదం కరపత్ర ఆవిష్కరణ



**వేములవాడ ఆగస్టు 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం రాజన్న ఆలయ ప్రాంగణంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక మరియూ తమిళనాడు నుండి దాదాపు 150 మంది చిన్నారులచే కూచిపూడి, ఆంధ్రనాట్యం, భరత నాట్యం, పేరణీ శివతాండవం లాంటి నృత్య నీరాజన కార్యక్రమాలు సెప్టెంబర్, 1వ తేదీన శ్రీ లంబోధర కల్చరల్ అకాడమీ వారిచే నిర్వహించనున్నట్టు, పాల్గొనే చిన్నారులు ఈనెల 22వ.తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పాల్గొన్న ప్రతీ చిన్నారులకు సంగీత లహరి, శివనంది అవార్డు, అంతే కాకుండా ప్రతిభ కనబరిచిన చిన్నారికి స్వర్ణ నంది అవార్డు, నాట్యా గురువులకు సంగీత రత్నమాల అవార్డు అందజేయడం జరుగుతుందని డాక్టర్. కళా అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, తాళ్లపల్లి ప్రశాంత్, పసుల శ్రీనివాస్, నంది సాయికుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం రెండో సోమవారంరాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు..




**-కోడె మొక్కు చెల్లించి, రాజన్నను దర్శించుకున్న భక్తులు...**

**-భక్తుల రద్దీ కనుగుణంగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు...**

**వేములవాడ, ఆగస్టు 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** శ్రావణమాసం రెండో సోమవారం వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి తెల్లవారుజాము నుండి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. వేకువ జాము నుండే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, పాప హరణిగా పేరుగాంచిన పుష్కరిణిలో పుణ్య స్నానమాచరించి, స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించి, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా మహిళా భక్తులు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి గర్భాలయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలైన రుద్రాభిషేకం, అన్నపూజ, ఆకుల పూజను ఆలయ అధికారులు రద్దు చేశారు. కళాభవన్ లో నిర్వహించే స్వామివారి కళ్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర పూజా కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మండల విద్యా అధికారికి వినతిపత్రం అందజేత.....



**బోయిన్పల్లి ఆగస్టు 12 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ఒక్కరోజు వంట కార్యక్రమం నిలుపుదల.13 , తేదీన జిల్లావ్యాప్తంగా మధ్యాహ్నంభోజన కార్మికుల ఒకరోజు ధర్నా.హరేరామ, హరే కృష్ణ ఫౌండేషన్ కు ఇచ్చే ప్రతిపాదనను విరమించుకోవాలి.జిల్లా సిఐటియు మధ్యాహ్న భోజన రంగం కమిటీ పిలుపు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాఠశాలలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల గుడ్ల బిల్లులు, గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు చెల్లింపులు యధావిధిగా చెల్లింపులు చెల్లించడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నెలకు 2000 , రూపాయలు వేతనం ఏదైతే ఉందో గత నాలుగు నెలల నుంచి విడుదల చేయకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఈ ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు పొట్ట కొట్టే విధంగా, హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భోజనం అందించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది, ఆ ప్రయత్నాన్ని విరమించుకొని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా వంట తయారీ ఆలోచన ఏదైతే ఉందో ఈ ప్రభుత్వం విరమించుకోవాలి. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చింది. తీరా అధికారంలోకి వచ్చినాక మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి దెబ్బతీసేఆలోచన ఏదైతే ఉందో అది చాలా దుర్మార్గ చర్యగా మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.ఇప్పటికే వారు కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న ఉపాధి కాస్త కోల్పోతేవాళ్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన విరమించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సమస్యల పరిష్కారం కోసం హర్ ఘర్ రోజ్ గార్ కార్యక్రమం చేపట్టు కాంగ్రెస్ పార్టీ




**కరీంనగర్ ఆగస్టు 12 ( మన వార్త ప్రతినిధి )** కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్ ఘర్ తిరంగా పండుగ జరిగే సమయంలోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి హర్ ఘర్ రోజ్ గార్ కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సవాల్ విసిరారు. నిన్ను గెలిపించిన జన్మభూమి కోసం ఏమైనా గొప్ప పని చెయ్యక ఊరికే నేను డబుల్ పక్కా లోకల్ అని బాంబు లాంటి డైలాగులు కొడితే ఏం లాభం అని మండిపడ్డారు. సోమవారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బండి సంజయ్ ఎంతకాలం కరీంనగర్ ప్రజలకు ఈ నిరీక్షణ.ఆవేదన అని ప్రశ్నించారు. ఎన్ని రోజులు ప్రజలు ఎదురుచూసేలా చేస్తావని ధ్వజమెత్తారు. కరీంనగర్లో స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రజా సమస్యల పరిష్కారానికి హర్ ఘర్ రోజ్ గార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. ఒక బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించి స్వాతంత్ర దినోత్సవం రోజున కరీంనగర్ ప్రజలు జెండా ఆవిష్కరణతో పాటు నీ ఫోటోకు పాలాభిషేకం చేయించుకునేలా చూడాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఐదు లక్షల 50 వేల హౌస్ హెూల్డ్స్ కు లబ్ధి చేకూర్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఊరికే ఊకదంపుడు ఉపన్యాసాలు మాని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు.

## ఎన్నికలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి



**జహీరాబాద్, ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ పురపాలక సంఘం ఎన్నికలు నిర్వహించి, పట్టణంలో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు జహీరాబాద్ ఆర్డీఓ కు వినతి పత్రం అందించారు. ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, రోడ్లు, మురికి కాలువలు బాగు చెయ్యాలని, పట్టణ అభివృద్ధికి తక్షణ సహాయంగా 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. స్పందించిన ఆర్డీఓ పురపాలక సంఘం, ఆర్ అండ్ బి, ఐసిడిఎస్, పంచాయతీ రాజ్ అధికారులతో చర్చించి వారి పరిధి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటి కార్యదర్శి రాంచందర్, సభ్యులు మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి ఉజ్వల్ రెడ్డి ఆర్థిక సహాయం



జహీరాబాద్, ఆగష్టు 12 (మన వార్త ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి తన సేవా స్వభావాన్ని చాటుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చెందిన పేద వైద్య విద్యార్థి బేగరి ప్రవీణ్ కుమార్ వైద్య విద్య నిమిత్తం 60 వేల రూపాయల చెక్కును అందజేసారు. ప్రవీణ్ కుమార్ ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఇక ముందు కుడా పేద విద్యార్థులకు చదవించడానికి నా వంతు కృషి చేస్తానని ఉజ్వల్ రెడ్డి తెలిపారు. వైద్య విద్యార్థి బేగరి ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు ఉజ్వల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ మతీన్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**గజ్వేల్ ఆగస్టు 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ మజీద్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సయ్యద్ మతిన్ ను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి శాలువాతో సన్మానించి, మిఠాయి తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సయ్యద్ మతీన్ మజీద్ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నిక అయిన సందర్భంగా చిరు సన్మానం చేయడం జరిగిందని,పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలని మతీన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, యువ నాయకుడు ఎన్ సీ సంతోష్, విష్ణు, అజర్, బిక్షపతి, సతీష్, సంపత్, నరేందర్ రెడ్డి, సంతోష్, మర్రి స్వామి, దయానంద్, కన్న, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం.ఏఐఎస్ఎఫ్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అశ్వాపురం లో ఏఐఎస్ఎఫ్ 89 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, స్వతంత్రం రాకపూర్వమే దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం అని, ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్,ఆజాద్ ఇంకా ఎందరో అమరవీరుల ఆశయ సాధన కోసం బాబ్రుద్దీన్ బాసు,ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది అని,ఆనాటి నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిసచెర నుంచి మాతృభూమికి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో,తెలంగాణ రైతాంగ పోరాటంలో, నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ విద్య పరిరక్షణకై, శాస్త్రీయ విద్య కామన్ విద్యా విధానం అమలుపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ ,నేడు విద్యా రంగా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న రాష్ట్రంలో దేశంలో బలమైన సంఘం గా గుర్తింపు పొందిన ఇలాంటి సంఘంలో బాధ్యులుగా ఉన్నందుకు గర్వపడుతున్నామని వారు అన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ...



**జమ్మికుంట, ఆగష్టు12( మన వార్త ప్రతినిధి )**జమ్మికుంట మండలం వావిలాల ప్రభుత్వ సెకండరీ పాఠశాల లో పరంజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు మరియు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ పరంజ్యోతి భగవతి పద్మావతి అమ్మవార్ల జన్మదినం సందర్భంగా పక్షం రోజులపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వావిలాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్కులు మరియు పండ్లు పంపిణీ చేశారు అదేవిదంగా విధార్థులకు మెడిటేషన్ చేపించారు, క్రమశిక్షణ, పట్టుదల తో చదుకోవాలని విన్నవించారు ఈ సేవా భాగ్యాన్ని ఇచ్చిన పరంజ్యోతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, అధ్యాపక సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కులగణన చెప్పాటిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కేటాయించాలి



**–జిల్లా కలెక్టరుకి ప్రజ సంఘాల వినతి...**

**సిరిసిల్ల ఆగస్టు 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాగరణ చేపట్టి స్థానిక సంస్థల రిజర్వేషన్లను కేటాయించాలని గౌరవ కలెక్టర్ కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బానోత్ నరేష్ నాయక్ బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒకే రకమైన రిజర్వేషన్లు కల్పిస్తూ ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని అనేక గ్రామాలలో 50 నుంచి 60 శాతం ఓట్లు ఒకే సామాజిక వర్గం ఉన్నప్పటికీ ఆ వర్గానికి ఇంతవరకు రిజర్వేషన్లు కేటాయించక, అక్కడ జనరల్ రిజర్వేషన్ కేటాయింపుల వల్ల ఆర్థిక పలుకుబడి ఉన్న వ్యక్తులు ఆధిపత్యం ఉన్న కులాలు ఆర్థిక బలంతో సర్పంచ్ లుగా గెలుస్తున్నారని ఇదే తంతు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల రిజర్వేషన్లలో జరుగుతుంది అని ,దీనివల్ల ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా అందవలసిన ఫలితాలు అందలేక రాజకీయంగా వెనుకబడుతున్నారని అన్నారు...ఇప్పటి అయిన ఈ ప్రభుత్వం కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు...లేదంటే ఎస్సీ ఎస్టీ బీసీ లంత ఏకం అయి ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో ,సన్నీ ,క్రాంతి ,దినేష్,వంశి,అజయ్ తదితరులు పాల్గోన్నారు

## అయిత సారంగపాణి చూపు సజీవం



**వీణవంక, ఆగష్టు12( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో భాగంగా నేత్రదానంతో ఇద్దరికి చూపు ఇవ్వడంతో కీ.శే.అయిత సారంగపాణి చూపు సజీవం.అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.నేత్రాలను సేకరించిన ఎల్వీపీ వరంగల్ టెక్నీషియన్ నరేందర్ కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం నివాసి అయిన అయిత సారంగపాణి ఆకస్మికంగా మృతిచెందడం జరిగింది.సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మరియు డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్) నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీపీ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య శోభారాణి , కుమారుడు కోడలు అయిత సాయి శంకర్ –స్పందన లకు, కూతురు అల్లుడు నూక స్వాతి–శ్రీధర్ లకు , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,జిల్లా అధ్యక్షుడు నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో సయ్యద్ మతిన్ కు ఘన సన్మానం




**గజ్వేల్ ఆగస్టు 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మజీద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన సయ్యద్ మతీన్ ను సోమవారం వారి కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ సయ్యద్ మతిన్ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఆనందదాయకమని, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడిగా గతంలో విశేష సేవలు అందించారని సమాజ సేవలో ముందు వరుసలో ఉన్న సయ్యద్ మతిన్ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జఖియుద్ధిన్, అజార్, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు దొంతుల సత్యనారాయణ, నాగేంద్రం,రవి తదితరులు పాల్గొన్నారు

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి

## బరిలో గండికోట రవి...



**12(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన గండికోట రవి తోపాటు మరి కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు బరిలో ఉన్నారు. ఈ అధ్యక్ష పదవికి ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. ఎవరికి ఆన్లైన్లో ఎక్కువ ఓటింగ్ వస్తుందో వారు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా గండికోట రవి మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేశానని పేర్కొన్నారు.పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడతానని నాపై నమ్మకంతో శంకరపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తమను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని అన్ని గ్రామల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను,యువజన కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**శంకరపట్నం,ఆగస్ట్ 12(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ దినోత్సవం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సాగర్ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు.. ఈ దేశ స్వాతంత్రం రాకపూర్వమే దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘంగా లక్నో మహానగరంలో భగత్ సింగ్. రాజ్ గురు.సుకుదేవ్. ఆజాదుల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాస్. ప్రేమ్ నారాయణ భార్గవ్ నాయకత్వాన 1936 ఆగస్టు 12న ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆవిర్భవించిందని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోత్తిళ్లలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని మా అంతం చూసినా స్వాతంత్రోద్యమ పంతం వీడమంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని భరతమాత బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థులు విప్లవ కిశోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక మొనగాడి సంఘం ఏ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం అని కొనియాడారు.ఈ సంఘం ద్వారా పోరాటాలు త్యాగాలే ధ్యేయంగా స్వాతంత్రానంతరం విద్యార్థి విద్యా పరిరక్షణకై శాస్త్రీయ విద్యా.కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలు ప్రాణంగా పెట్టి విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినదించి తెలంగాణ రైతాంగ పోరాటంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని విరోచిత పోరాటాలు చేసిన గనత అన్నారు.కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్టల్స్ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ గాని అలాగే గవర్నమెంట్ స్కూల్స్ . గవర్నమెంట్ కాలేజీల్లోడిగ్రీ కళాశాలల్లో గాని మౌలిక వసతులతో పాటు బోధనా సిబ్బందిని నియమించకపోతే ప్రై వేటు పాఠశాలల్లో కళాశాలలో ఫీజుల నియంత్రణ ప్రభుత్వం విస్మరిస్తే ఖచ్చితంగా భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్, నాయకులు శ్రీకాంత్,ఆకాశ్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల పేరుతో ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**–రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని**

**భద్రాది కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12 (మనవార్త ప్రతినిధి)**సుజాతనగర్ లో సంఘం అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తికాకుండానే హడావుడిగా ప్రారంభోత్సవానికి ప్రభుత్వం సిద్ధపడిందని వారు విమర్శించారు 18 వేల కోట్ల రూపాయలు తో నిర్మాణం చేపడుతున్న ఈ ప్రాజెక్టు ఇప్పటికీ ఎనిమిది వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసింది ఇంకా పదివేల కోట్లు పైన పనిచేయవలసి ఉంది అటువంటి స్థితిలో ప్రారంభించాల్సిన అవసరం ఏమి ఏర్పడిందని వారు ప్రశ్నించారు నేడు సీతారామ ఎత్తిపోత పథకాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు మంత్రులు ప్రకటన చేస్తున్నారు ఈ ప్రారంభించిన తర్వాత నీటిని ఏ విధంగా విడుదల చేస్తారు ప్రకటించట్లేదని వారన్నారు గోదావరిపై సీతమ్మ సాగర్ డ్యాం పూర్తి కాకుండా నీరు సీతారామ ప్రాజెక్టులకు ఎలా వస్తుందని వారు ప్రశ్నించారు సీతారామ ప్రాజెక్టు కట్టేదే గోదావరి బ్యాక్ వాటర్ తో అటువంటి బ్యాక్ వాటర్ లేకుండా ఇష్టానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్య బెట్టారు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సాగునీటి ప్రాజెక్టులు కడుతున్న మంత్రుల అత్యుత్సాహంతో నాణ్యత ప్రమాణాలు కోల్పోయి నిర్జీవంగా మిగిలిపోతున్నాయని నీటిని సరఫరా చేయకుండా “బూడిదలో పోసిన పన్నీరు చందంగా” మారుతున్నాయని వారన్నారు ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి కాకుండా ప్రారంభిస్తే ఉమ్మడి జిల్లా ప్రజలకి సమాధానం చెప్పాలని వారన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య కున్సోధర్మ కొండబోయిన వెంకటేశ్వర్లు ఊకంటి రవికుమార్ దొడ్డ లక్ష్మీనారాయణ సాంబశివరావు కోవల్ కనకరత్నం సత్యనారాయణ ఈశ్వర్ కాట్రాల్ తిరుపతిరావు శ్రీకాంత్ శంకర్ హిమాని గోవింద్ వజ్రా ఎంకన్న మహేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ నల్లగోపుల్లయ్య శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న బీజేపీ నేత దారం గురువా రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి మీద కారు ప్రమాదానికి గురికావడంతో అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయాలు కాగా అది గుర్తించిన బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువా రెడ్డి వెంటనే స్పందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,హైదారాబాద్ నుండి ప్రజ్ఞాపూర్ వైపు వస్తున్న కారు ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న వారిని తక్షణమే ఆసుపత్రికి చేరే విధంగా చేసి అక్కడ నెలకొన్న ట్రాఫిక్ క్లియర్ అయ్యే విధంగా చేసిన గురువారెడ్డిని పలువురు అభినందించారు

# 19 మొబైల్ ఫోన్స్ రికవరీ..




**–సీసీఎస్, కేయుసీ పోలీస్ ల జాయింట్ ఆపరేషన్**

**హసన్ పర్తి ఆగస్టు 12 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** కేయుసీ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న వివిధ వ్యక్తులు పోగొట్టుకున్న 19 సెల్ ఫోన్లు ట్రేస్ చేసి బాదితులకు పోలీస్ లు అప్పగించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ కేయుసీ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల వివరాలు వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ బ్లాక్ చేసి, పోలీసు స్టేషన్ కే యు సీ లో సమాచారం ఇవ్వాగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు 19–సెల్ ఫోన్లు సిసిఎస్ వారి సహకారము తో ట్రేస్ చేసి సంబందిత సెల్ ఫోన్ యజమానులకు అప్పగించడం జరిగింది.దింతో పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ తిరిగి లభించడంతో వాటి యాజమానులు వరంగల్ పోలీస్ కమీషనర్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కే యు సీ ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎప్పుడు ప్రజల పక్షాన పని చేస్తుందని,ఎపుడు ఎవరికీ ఏ సమయంలో ఎలాంటి అవసరం ఉన్న పోలీస్ వారిని సంప్రదించమని తెలిపారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగాఉండాలి



**హసన్ పర్తి ఆగస్టు 12 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):**భవిష్యత్తును నాశనంచేసే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చక్కటి భవిష్యత్తుపై దృష్టిసారించి విద్య ద్వారా ఎదగాలని హన్మకొండ జిల్లా సంక్షేమ శాఖాధికారిని రాజమణి అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారు జెడ్పిహెచ్ భీమారంలో విద్యార్థులకు సోమవారం ఏర్పాటుచేసిన ‘సంస్కారవికాస శిక్షణ’ కార్యక్రమంలో ముఖ్య తిథిగా హాజరైన డి.డబ్ల్యూ రాజమణి మాట్లాడుతూ.. చిన్నప్పటినుండే ఉత్తమమైన అలవాట్లు, ఆలోచనలు చేయూటద్వారా తమభవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. నేటి సమాజంలో అల్కాహాల్, తో పాటు అనేక మాదకద్రవ్యాలు రోజు రోజుకి విస్తృతమవుతున్నాయని అంటూ అలాంటివాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సి.డబ్ల్యూ.సి. సభ్యులు సైకాలజిస్ట్ కజాంపురం దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాతోపాటు ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ సంపూర్ణ వ్యక్తిత్వాన్ని పుణికిపుచ్చుకొని ఎదగాలని, నిరంతరం ప్రణాళికాబద్ధంగా కష్టపడుతూ తమ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ కుమార్, నరెడ్ల శ్రీధర్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు 120మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరంగయాత్రలో జమ్మికుంట నాయకులు..



**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి)** స్వతంత్ర సమరయోధుల ఆత్మ శాంతించాలని కేంద్ర మంత్రివర్యులు తిరంగయాత్రను తలపెట్టారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి కరీంనగర్ పట్టణంలో పురవీధు గుండా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి తో పాటు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, మాడ గౌతంరెడ్డి, దొంతర రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, కైలాసకోటి గణేష్, కొమ్ము అశోక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ మహేంద్ర వర్ధంతి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అంతర్జాతీయ కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు ఏఐటియుసి మాజీ ప్రధాన కార్యదర్శి కే ఎల్ మహేందర్ 17 వర్ధంతి సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా వారితో పాటు ఈ కార్యక్రమంలో శేషయ్య,వంగా వెంకట్,వీరస్వామి,రమణమూర్తి,కృష్టఫర్,గట్టయ్య,మధు, సిపిఐ కౌన్సిలర్స్,యూసఫ్, మాచర్ల శ్రీనివాస్,పిడుగు,పలువురు నాయకులు పాల్గొన్నారు

## గజ్వేల్ బంద్ విజయవంతం చేయాలి అయిత సత్యనారాయణ



**గజ్వేల్ ఆగస్టు 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ బంద్ విజయవంతం చేయాలని అయిత సత్యనారాయణ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ వాసవి సేవా సమితి సీనియర్ నాయకుడు అయిత సత్యనారాయణ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై దాడికి నిరసనగా గజ్వేల్ లో మంగళవారం నిర్వహిస్తున్న హిందూ ర్యాలీలో హిందువులు అందరూ పాల్గొనాలని,గజ్వేల్ మరియు పరిసర ప్రాంత హిందువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని,హైందవ సోదరులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన గజ్వేల్ బంద్ విజయవంతం చేసి, హిందువుల ఐక్యత చాటాలని కోరారు,గజ్వేల్ బంద్ లో మేము సైతం అంటూ ముందుకు వచ్చిన వ్యాపార సముదాయాలకు ధన్యవాదాలు తెలిపారు ఆర్యవైశ్య సంఘం పూర్తి మద్దతు గజ్వేల్ బంద్ కు ఉంటుందని అన్నారు

# పిట్ట కొంచెం కూత ఘనం..



**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి):**పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా 3 1/2 సంవత్సరాల పాప తన తెలివితో పలువురిని మంత్రముగ్ధులను చేస్తుంది. వివరాలలోకి వెళితే కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం లోని పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లె సతీష్ ప్రియాంక పుత్రిక పల్లె రియాన్షి హుజురాబాద్ పట్టణంలోని విశ్వప్రగతి పాఠశాలలో నర్సరీ చదువుతుంది. 3 1/2 సంవత్సరాల వయస్సులోనే అబ్బురపరుస్తుంది.. తన తెలివితో ఆట, పాటలలో తన వైవిధ్యం చూపిస్తుంది. భారత దేశం లో ఉన్న రాష్ట్రాలు మరియు వాటి రాజధానులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో ప్రతిజ్ఞలు, తెలుగు పద్యాలు గుక్క తిప్పకుండా చెపుతూ హౌరా అనిపిస్తూ మంత్రముగ్ధులను చేస్తుంది. చిన్నతనం లోనే తన ప్రతిభను చూపిస్తుంది. తన తల్లి వృత్తిరీత్యా టీచర్ కావడం, చిన్ననాటి నుంచే తనని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ తనకి ఇంకా విజ్ఞానాన్ని అందిస్తూ ఉంటే తన కూతురు చెప్పిన వెంటనే నేర్చుకోవడం నేర్చుకున్న దాన్ని తొందరగా చెప్పడం వలన తన కూతురు తెలివితో తల్లిదండ్రులతో పాటు ఆ కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను ఆచర్య పరుస్తుంది.

## ఆశాజ్యోతి నుండి తప్పిపోయిన విద్యార్థి



**గజ్వేల్ ఆగస్ట్ 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో ఉన్న ఆశాజ్యోతి నుండి పి మోహన్ అనే బాలుడు తప్పిపోయినట్లు ఆశాజ్యోతి సూపర్వైజర్ రాజు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 1న ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆశాజ్యోతి బ్యాగులు తీసుకొని వెళ్ళినట్లు ఆయన చెప్పారు. ఆ బాలుడికి చెవి వినికిడి సరిగా ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దీనిపై పోలీసులు సైతం ఎఫ్ ఐ ఆర్ ఫైల్స్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ ప్రాంతంలో గాని ఇతర ప్రాంతంలో గాని బాలుడు కనిపిస్తే ఫోనుకు 8712667460,9440912395 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైల్వే కార్మికుల ఆందోళన...



**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి):** ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ పిలుపుమేరకు జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోవిడ్ కాలంలో ఇవ్వాల్సిన పద్దెనిమిది నెలల డిఏ బకాయిలు చెల్లించాలని వెంటనే ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మజ్దూర్ యూనియన్ కార్మికుల ఆందోళన చేపట్టారు. ఈకార్యక్రమంలో నాయకులు జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ వి. రాజయ్య ,వైస్ చైర్మన్ జి, స్వప్న బ్రాంచ్ యూత్ కన్వీనర్ పి కుమార్ స్వామి లతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## కాళోజీ కళాక్షేత్రం పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ ఆగస్టు 12 (మనవార్త ప్రతి నిధి కోడెపాక (శ్రీకాంత్ ):** కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హ నుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజి కళాక్షేత్రంలోని డిటోరియం,పెయింటింగ్స్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబర్, ఫ్యాబ్రికేషన్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన పనుల పురోగతి వివరాలను అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల వేగం పెంచాలని, పనిచేసే కార్మికుల సంఖ్యను పెంచి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ భీమ్రావు, కు డా పిఓ అజిత్ రెడ్డి సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ అడ్వైజర్ అవార్డును అందుకున్న గుడాల రాధాకృష్ణ




**గజ్వేల్ ఆగస్టు 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)** జపాన్ లో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అవార్డు అందుకున్న లయన్ రాధాకృష్ణ భారత్ దేశం లోనే అత్యధిక కస్టమర్ లతో నెం. 1 స్థానం లో ఉండి ఎందరికో ఆరోగ్య పరమైన ఆర్థిక రక్షణ ను కల్పిస్తున్న స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ వారు 2023-2024 లో ఇండియా లోనే అత్యధిక పాలసీలను చేసిన అడ్వైజర్లకు అందించే సిఎండి క్లబ్ మెంబర్ షిప్ కు ఎంపికై ఆ అవార్డు అందుకోవడానికి జపాన్ లోని టోక్యో నగరంలో నిర్వహించిన అవార్డు కు గజ్వేల్ ప్రా%శీ%తవాసి ఈ సారి కూడా ఎన్నికై వరుసగా ఇండియా లో తొమ్మిదవ సారి అందుకున్న అతి కొద్దిమంది ఏజెంట్స్ లలో ఒకరిగా నిలిచి స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్ సీఎండీ ఆనంద్ రాయ్ చేతుల మీదుగా గుడాల రాధాకృష్ణ రాధాకృష్ణ ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ నాకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ముఖ్యంగా స్టార్ హెల్త్ వినియోగదారులకు ధన్యవాదాలు తెలిపారు

## 20 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ పోలీసులు



**గజ్వేల్ ఆగస్ట్ 12 ) మన వార్త (ప్రతినిధి జీ మురళి)**అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్కోర్స్ %ు% గజ్వేల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పట్టుకున్నారు .వివరాలు ఇలా, ముట్రాజ్ పల్లి చౌరస్తా వద్ద భుక్య నితిన్, గ్రామం మోహిని గడ్డ తండా, బొమ్మలరామారం మండలం, జిల్లా యాదాద్రి భువనగిరి తన ఆటో నెంబర్ %ూ07ఖఖ%-4638 కలదానిలో ,సిద్దిపేట టాస్కోర్స్ %ు% గజ్వేల్ పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**జహీరాబాద్, ఆగష్టు 12 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం 2వ వార్డుకు చెందిన జె ఈరమ్మ మెదడు సమస్యతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం 2 లక్షల రూపాయలు అవసరం ఉండడంతో, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డిని సంప్రదించారు. స్పందించిన గిరిధర్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాకారంతో బాధితురాలి కి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2 లక్షల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి ని బాధితురాలి కుటుంబ సభ్యులకు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి, అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ జామియా మస్జీద్ అధ్యక్షుడిగా 5వ సారి ఎన్నికైన ముజాహిద్ హుస్సేన్



**జమ్మికుంట, ఆగస్టు 12( మన వార్త ప్రతినిధి):** స్థానిక జామియా మస్జీద్ అధ్యక్షులు గా ఎండీ ముజాహిద్ హుస్సేన్ గారు వరుసగా 5వ సారి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మస్జిద్ అండ్ ఈద్గా కమిటీ పనిచేసిన అతను ముస్లింల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసినట్లు చెప్పుకొచ్చారు. హుజురాబాద్ లోని ఉస్మాన్ సెట్ కాంప్లెక్స్, మరియు ఖబ్రిస్తాన్ కోసం ఎకరం నర స్థలము మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ముస్లిం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని. ముస్లిం ల సంక్షేమనికి కృషి చేస్తానని. తనని గెలిపించిన హుజురాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులుగా గొర్ల కొమురయ్య యాదవ్ నియామకం



**శంకరపట్నం,ఆగస్ట్ 12(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా గొర్ల కొమురయ్య యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన గొర్ల కొమురయ్య యాదవ్ జిల్లాలో యాదవుల సామాజిక రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నన్ను యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేష్ యాదవ్ కు దీనికి సహకరించిన యాదవ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏల్పుగొండ కొమురయ్య యాదవ్ రాష్ట్ర నాయకులు మర్రి శ్రీనివాస్ యాదవ్ మేకల అశోక్ యాదవ్ కన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసి యాదవులు బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బీసీలను సంఘటిత పరిచి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తానని తెలిపారు.

## స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

### తక్షణమే జనాభా గణనతోపాటు బీసీ జనాభా లెక్క తేల్చాలి



**–నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి...**

**హనుమకొండ ఆగస్టు 12 (మనవార్త ప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్ ):** దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పాలకవర్గాలు బీసీల గణన చేయకపోవడం వల్ల వెనుకబడిన తరగతులు తీవ్రంగా రాజకీయ రంగంలో విద్య ఉద్యోగ రంగాలలో నష్టపోయాయని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి పేర్కొన్నారు. సోమవారం రోజున బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రవిణ్యా కు బీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. అనంతరం నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ దేశ జనాభాలో 52 శాతం ఉన్న ఓబీసీలకు పాలకవర్గాలు పేర్కొన్నట్లు కనీసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బిసి సామాజిక వర్గాన్ని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులకు బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయించాలని, గల్లి నుండి ఢిల్లీ వరకు స్థానిక సంస్థలలో చట్టసభలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని జనాభా దామాషా ప్రకారం బీసీలకు రీసర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు రాజు, శివ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.